మంగళవారం

20-08-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 430 పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com

## తెలంగాణలో ప్రతి క్రీడకు ప్రాధాన్యం

- స్పోర్ట్స్ యూనివర్సిటీపై ఉన్నతాధికారులతో భేటీ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు సూచనలు

ముందడుగు తెలంగాణ:

తెలంగాణ రాష్ట్రం దేశ క్రీడా రంగానికి కేంద్ర బిందువుగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఇందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ యూనివర్సిటీపై ఆయన వారితో చర్చించారు. ఫోర్త్ సిటీలో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏవిధంగా ఉండాలనే దానిపై పలు సూచనలు చేశారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో ప్రతి క్రీడకు ప్రాధాన్యం ఉండాలని, అన్ని రకాల క్రీడలను, క్రీడా శిక్షణ సంస్థలను ఒకే గొడుగు కిందకు తేవడమే స్పోర్ట్స్ యూనివర్సిటీ లక్ష్యమన్నారు.

మన దేశంతో పాటు తెలంగాణలోని భౌగోళిక పరిస్థితులు, మన శారీర నిర్మాణ తీరుకు అనువైన క్రీడలు ఏవో గుర్తించి, క్రీడలపై ఉత్సాహం ఉన్న వారిని గుర్తించి వారిని ఆయా క్రీడల్లో ప్రోత్సహించాలని




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దశాబ్దాల క్రితమే ఆఫ్రో-ఏషియన్ గేమ్స్, కామన్‌వెల్త్ గేమ్స్‌కు ఆతిథ్యమిచ్చిన హైదరాబాద్‌ను భవిష్యత్తులో ఒలింపిక్స్‌కు వేదికగా మార్చాలని ముఖ్యమంత్రి అన్నారు. హైదరాబాద్‌లో ఒలింపిక్స్ నిర్వహించడమే కాకుండా ప్రతి క్రీడలో మన క్రీడాకారులు పతకాలు దక్కేలా వారిని తీర్చిదిద్దాలని, అందులో మన స్పోర్ట్స్ యూనివర్సిటీ క్రీడాకారులు కచ్చితంగా ఉండాల్సిదేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందుకోసం వారికి నిపుణులైన శిక్షకులతో శిక్షణ ఇప్పించాలన్నారు.




### చెట్టుకు రాఖీ కట్టిన బీహార్ సీఎం నీతిశ్

మిగతా 2లో




### కలకత్తా నిందితుడికి లై-డిటెక్టర్ టెస్ట్

మిగతా 2లో



### కొన ఊపిరితో ఉన్నప్పుడే అభయపై అత్యాచారం

మిగతా 3లో



### మంకీపాక్స్.. మనకు వ్యాప్తి చెందేనా..?

మిగతా 4లో

## పాఠశాల విద్యార్థులతో మోడీ రక్షా బంధన్

పిల్లలతో కొంతసేపు సరదాగా ముచ్చటించిన ప్రధాని



ముందడుగు ఢిల్లీ:

రాఖీ పౌర్ణమి సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కలిసి ప్రధాన మంత్రి నరేంద్రమోడీ రక్షా బంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వారితో రాఖీ కట్టించుకొని సరదాగా గడిపారు. ఢిల్లీ పాఠశాలల విద్యార్థులు సోమవారం ఉదయం ప్రధాని నివాసానికి వెళ్లి ఆయనకు రాఖీ కట్టారు. చిరునవ్వులు చిందిస్తూ.. చిన్నారులు ఎంతో ప్రేమతో మోడీకి రాఖీలు కట్టారు. మోడీ తన తల్లి వద్ద కూర్చొని ఉన్న ఫొటోతో ప్రత్యేకంగా తయారు చేసిన రాఖీని ఓ చిన్నారి ప్రధానికి కట్టింది. దీన్ని చూసిన ప్రధాని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం పిల్లలతో కొంతసేపు సరదాగా ముచ్చటించారు. రాఖీలు కట్టే సమయంలో ఆ విద్యార్థినుల పేర్లు, క్లాస్ ఏంటో ప్రధాని అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రధాని మోదీ దేశ ప్రజలందరికీ రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అక్కా– తమ్ముళ్లు, అన్నా – చెల్లెళ్ల మధ్య అవినాభావ సంబంధాలకు, అపారమైన ప్రేమకు ఈ పండుగ నిదర్శనమన్నారు. ఈ పవిత్ర పండుగ ప్రజల జీవితాల్లో ఆప్యాయతలను, సామరస్య భావాలను బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.


## తెలంగాణకు, రాజీవ్‌కు ఏం సంబంధం

- తెలంగాణ తల్లిని అవమానిస్తే ఊరుకునేది లేదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం



ముందడుగు తెలంగాణ:

తెలంగాణ సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహం పెట్టడమంటే తెలంగాణ ఆత్మగౌరవంపై దాడి చేసినట్లేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల మిగతా 2లో



### 2022లో 31,000 పైగా అత్యాచార కేసులు


- బలమైన చట్టాలు తెచ్చినా ఆగని వేధింపులు
- రోజురోజుకు పెరుగుతున్న దాడులు

02

## మహిళలకు సురక్షితమైన రాష్ట్రం కాదు

పశ్చిమ బెంగాల్ గవర్నర్ సీవీ ఆనంద్ బోస్

ముందడుగు పశ్చిమ బెంగాల్:



మహిళలకు సురక్షితమైన ప్రదేశం పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కాదని గవర్నర్ సీవీ ఆనంద్ బోస్ అన్నారు. సమాసంలో మహిళలకు

మిగతా 2లో

ముందడుగు
మంగళవారం, 20-08-2024, హైదరాబాద్

# తెలంగాణకు, రాజీవ్‌కు ఏం సంబంధం

(మొదటిపేజీ తరువాయి)
తారకరామారావు అన్నారు. రాఖీ వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాలపై ఆయన మండిపడ్డారు. రాజకీయాల్లో అధికారం, పదవులు శాశ్వతం కాదన్నారు. రాష్ట్ర ఆత్మగౌరవాన్నిచాటేలా కేసీఆర్ సచివాలయాన్ని కడితే.. కాంగ్రెస్ సర్కారు రాజీవ్ విగ్రహం చేయడమేంటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని.. తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్‌గాంధీ విగ్రహం పెడుతున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణకు, రాజీవ్‌కు ఏం సంబంధం ఉందని ప్రశ్నించారు. వందలమంది ప్రాణాలు తీసిన నాయకుడి విగ్రహం పెడతారా ? నిలదీశారు.

తెలంగాణ తల్లి విగ్రహం పెట్టాల్సిన చోట రాజీవ్‌గాంధీ విగ్రహం ఏర్పాటు చేయడం దారుణమన్నారు. ప్రస్తుతం విగ్రహాన్ని పెట్టినా బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే తొలగించి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేస్తామని తేల్చి చెప్పారు. రేవంత్‌రెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహాన్ని గాంధీ భవన్‌లో పెట్టుకో లేకపోతే జూబ్లీహిల్స్‌లో లేదంటే.. ఇంట్లో పెట్టుకోవాలన్నారు. అంతేగానీ తెలంగాణ తల్లిని అవమానిస్తే ఊరుకోమన్నారు.

# 2022లో 31,000 పైగా అత్యాచార కేసులు

ముందడుగు ఢిల్లీ:
మహిళల రక్షణ కోసం ఎన్ని బలమైన చట్టాలు తెచ్చినప్పటికీ అఘాయిత్యాలు, వేధింపులు మాత్రం ఆగడం లేదు. 2012లో ఢిల్లీలో 23 ఏళ్ల మహిళ(నిర్భయ)పై సామూహిక అత్యాచారం, హత్య తర్వాత గణనీయమైన చట్టపరమైన సంస్కరణలు ఉన్నప్పటికీ మహిళలపై లైంగిక వేధింపులు ఆగడం లేదు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో డేటా ప్రకారం మహిళలపై దాడులు పెరుగుతోన్నాయి.




## ఎన్‌సిఆర్‌బి డేటా ప్రకారం

2022లో 31,000 పైగా అత్యాచార కేసులు నమోదయ్యాయి. 12 ఏళ్లలోపు బాధితులకు సంబంధించిన కేసుల్లో కనీసం 10 ఏళ్ల శిక్ష, జీవిత ఖైదు లేదా మరణశిక్షతో సహా కఠినమైన చట్టాలను ప్రవేశపెట్టినప్పటికీ నేరాలు తగ్గడం లేదు. ఎన్‌సిఆర్‌బి డేటా ప్రకారం 2018 నుంచి 2022 వరకు 27 శాతం రేప్ కేసులలో శిక్షా రేటు తక్కువగానే ఉంది. 2018లో మధ్య భారతదేశంలో ఒక పసికందుపై అత్యాచారం మరియు హత్య చేసినందుకు అరెస్టు చేసిన మూడు వారాలకే 26 ఏళ్ల వ్యక్తికి మరణశిక్ష విధించారు. 2019లో హైదరాబాద్‌లోని 27 ఏళ్ల పశువైద్యురాలిపై అత్యాచారం చేసి చంపినట్లు అనుమానిస్తున్న నలుగురు వ్యక్తులను పోలీసు అధికారులు ఎన్ కౌంటర్ చేశారు. 2020లో ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్ జిల్లాలో 19 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారంపై ఆందోళనలు చెలరేగాయి.

# మహిళలకు సురక్షితమైన రాష్ట్రం కాదు

(మొదటిపేజీ తరువాయి)
గౌరవప్రదమైన స్థానం ఉండేలా పూర్వ వైభవాన్ని తీసుకురావాలన్నారు. ప్రస్తుతం మహిళలు భయపడుతున్నారని.. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందన్నారు. ఆర్‌జీ ఖర్ మెడికల్ కాలేజీ ఆసుపత్రి ఘటనపై ఆయన స్పందించారు. బాధితురాలి తల్లి మనోభావాలను తాను గౌరవిస్తానన్నారు. రక్షా బంధన్ సందర్భంగా రాజ్‌భవన్‌లో మహిళా నేతలు, వైద్యులతో గవర్నర్ సమావేశమయ్యారు. బెంగాల్‌లో ప్రజాస్వామ్యం బలహీనపడుతుందని.. ఇది ఇకపై కొనసాగదన్నారు. మన ఆడబిడ్డలను, సోదరీమణులను కాపాడుకుంటామని ప్రమాణం చేయాలన్నారు. మహిళలు సంతోషంగా, సురక్షితమని భావించే సమాజం ఉండాలన్నారు.



# చెట్టుకు రాఖీ కట్టిన బీహార్ సీఎం నీతిశ్

## పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

ముందడుగు బీహార్:
రాఖీ పౌర్ణమి వేళ బిహార్ సీఎం నీతీశ్ కుమార్ ఓ చెట్టుకు రాఖీ కట్టారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎంలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ శర్మతో కలిసి రాజధాని వాటికలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బిహార్‌లో పచ్చదనం, పర్యావరణాన్ని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2012 నుంచి రక్షా బంధన్‌ను బిహార్ వృక్ష సురక్షా దివస్‌గా పాటిస్తోందని సీఎంవో ఒక ప్రకటనలో తెలిపింది. "మొక్కలు నాటడంతో పాటు వాటిని కాపాడి పర్యావరణాన్ని సంరక్షిస్తాం. రాష్ట్ర ప్రభుత్వం జల్ జీవన్ హరియాలి మిషన్ కింద మొక్కలు నాటడంపై దృష్టి పెట్టింది. రాష్ట్రంలో ఎకో టూరిజాన్ని ప్రోత్సహిస్తోంది" అని సీఎంవో పేర్కొంది.

# కలకత్తా నిందితుడికి లై-డిటెక్టర్ టెస్ట్

## అనుమతి ఇచ్చిన కలకత్తా హైకోర్టు



ముందడుగు పశ్చిమబెంగాల్:
పశ్చిమబెంగాల్‌లో జూనియర్ వైద్యురాలిపై అత్యాచార ఘటనలో నిందితుడికి సంజయ్ రాయ్‌కు పాలిగ్రాఫ్/లై డిటెక్టర్ పరీక్ష నిర్వహించేందుకు కలకత్తా హైకోర్టు అనుమతినిచ్చింది. ఈ మేరకు సీబీఐ వర్గాలు సోమవారం వెల్లడించాయి. మంగళవారం అతడికి ఈ పాలిగ్రాఫ్ టెస్ట్ నిర్వహించనున్నట్లు సమాచారం. ఆగస్టు 9న వెలుగులోకి వచ్చిన ఈ దారుణం దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. కోల్‌కతాలోని ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఆ జూనియర్ వైద్యురాలు ఆగస్టు 8వ తేదీ రాత్రి విధుల్లో ఉన్న సమయంలో ఈ అఘాయిత్యం జరిగింది. ఈ ఘటనలో సివిక్ వాలంటీర్ సంజయ్ రాయ్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

# తిరుమలలో వైభవంగా గరుడ సేవ..

ముందడుగు:
తిరుమల శ్రీవారి ఆలయంలో సోమవారం శ్రావణ పౌర్ణమి సందర్భంగా గరుడ సేవను వైభవంగా నిర్వహించారు. రాత్రి 7 గంటలకు సర్వాలంకార భూషితుడైన మలయప్పస్వామి గరుడునిపై కొలువుదీరి ఆలయ మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవకు అత్యంత ప్రాముఖ్యం ఉన్నది. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రవత్తికి తాను దాసుడని తెలియజేస్తారని.. అంతేగాక జ్ఞానవైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని పండితులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా.. తిరుమల



క్షేత్రంలో ఒకే నెలలో రెండుసార్లు గరుడ సేవ జరిగింది. ఈ నెల 9న గరుడ పంచమి సందర్భం మలయప్పస్వామి గరుడ సేవ జరిగింది. ప్రతి ఏడాదీ గరుడ పంచమిని శుక్ల పక్షం ఐదవ రోజున ఘనంగా నిర్వహిస్తారు. గరుడ పంచమి పూజను నూతన దంపతులు తమ వైవాహిక జీవితం ఆనందదాయకంగా ఉండేందుకు, స్త్రీలు తమకు పుట్టే సంతానం గరుడునిలాగా, బలశాలిగా ఉండేందుకు చేస్తుంటారు. ఇక ప్రతి పౌర్ణమికి తిరుమలలో గరుడ సేవ నిర్వహించే విషయం తెలిసిందే.

ముందడుగు
మంగళవారం, 20-08-2024, హైదరాబాద్

## కిమ్ పరిపాలనలో భార్యకు కూడా

# ఎన్నో రూల్స్

### ఆయన చెప్పిన దుస్తులనే వేసుకోవాలని ఆదేశాలు



ముందడుగు డెస్క్:
ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ అక్కడి ప్రజలకు మాత్రమే కాదు, తన భార్యకు కూడా ఎన్నో రూల్స్ పెట్టాడు. కిమ్ భార్య మంచి గాయని, చీర్ లీడర్. అయితే ఆమెను కిమ్ తండ్రి, నియంత కిమ్ జంగ్ ఇల్ ఓ కార్యక్రమంలో చూశాడు. 2008లో గుండె నొప్పితో బాధపడుతున్న ఇల్.. రిసోల్‌ను పెళ్లి చేసుకోవాలని కిమ్‌ని ఆదేశించాడు.

దాంతో కిమ్ 2009లో ఆమెను బలవంతంగా పెళ్లి చేసుకున్నాడని మీడియాలో కథనాలు వచ్చాయి. అంతేకాదు పెళ్లి తర్వాత కిమ్ తన భార్య పేరు కూడా మార్చేశాడట. పెళ్లయిన నాటి నుంచి ఇప్పటి వరకు ఆమెను తన తల్లిదండ్రులతో కూడా కలవనివ్వలేదట. చివరికి ఆమె వేసుకునే దుస్తుల విషయంలో కూడా ఆమెకు స్వేచ్ఛ లేదట. అతనికి నచ్చిన దుస్తులే వేసుకోవాలట. అంతేకాదు హెయిర్ స్టైల్ కూడా కిమ్‌కు నచ్చినట్టే ఉండాలట. ఆమె ఒంటరిగా బయటకు వెళ్లడానికి అనుమతి లేదట.

కేవలం తనతో మాత్రమే ఆమె ఇంటి నుంచి బయట అడుగుపెట్టాలట. కిమ్ దంపతులకు 2010లో మొదటి బిడ్డ జన్మించింది. ఆ తర్వాత కొన్నేళ్లకు మరో బిడ్డ జన్మించింది. ఇలా ఇద్దరూ ఆడపిల్లలే పుట్టడంతో కిమ్ సంతోషంగా లేడట. మగ బిడ్డ జన్మించే వరకు పిల్లలను కనాల్సిందేనని భార్యను ఆదేశించాడట. ఈ క్రమంలో ఇటీవల కిమ్ భార్య మరో బిడ్డను కన్నది. అయితే ఆ బిడ్డ ఆడబిడ్డా, మగబిడ్డా అనే విషయం ఇంకా బయటికి రాలేదు. కానీ మగ బిడ్డ జన్మించినట్లు కొన్ని మీడియా సంస్థలు చెబుతున్నాయి.

## కొన ఊపిరితో ఉన్నప్పుడే

# అభయపై అత్యాచారం

- ఒంటిపై 14 చోట్ల తీవ్రమైన గాయాలు
- అభయ పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో భయంకరమైన నిజాలు

ముందడుగు పశ్చిమబెంగాల్:
దేశ వ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తున్న కోల్‌కతా ట్రైనీ డాక్టర్ అత్యాచార ఘటనలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అభయ పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో భయంకరమైన నిజాలు బయటపడ్డాయి. గొంతు నులమడం వల్లే ఊపిరాడక అభయ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఒంటిపై 14 చోట్ల తీవ్రమైన గాయాలు ఉన్నట్లు పోస్ట్‌మార్టం రిపోర్ట్‌లో తెలిపారు. బాధితురాలి తల, ముఖం, మెడ, చేతులు, మర్మాంగాలపై ఈ గాయాలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. కొనఊపిరితో ఉన్నప్పుడు అభయపై అత్యాచారం జరిగినట్లు డాక్టర్లు నిర్ధారించారు. శరీరంపై పలుచోట్ల పంటి గాట్లు, గోళ్ల గీతలు ఉన్నట్లు ఆ రిపోర్ట్‌లో తెలిపారు. ఆహారంలో మత్తుమందు కలిపారా లేదా అనే దానిపై ఫోరెన్సిక్ నివేదిక తర్వాత స్పష్టత వస్తుందన్న వైద్యులు తెలిపారు. అభయకు ఎముకలు విరిగినట్లు నిర్ధారణ కాలేదని వెల్లడించారు. అలాగే మృతురాలి శరీరంలో పలుచోట్ల రక్తం గడ్డకట్టడంతో పాటు ఊపిరితిత్తుల్లో రక్తస్రావం కనిపించినట్లు పోస్ట్‌మార్టం నివేదిక పేర్కొంది. బాధితురాలిని అత్యంత క్రూరంగా మానవ మృగం అత్యాచారం చేసి హత్య చేసినట్లు పోస్ట్‌మార్టం నివేదిక నిర్ధారిస్తోంది.




### యావత్ దేశాన్ని కుదిపేస్తోంది

కోల్‌కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజీ ఆస్పత్రిలో ట్రైనీ డాక్టర్.. ఆగస్టు 9న హత్యాచారానికి గురికావడం తెలిసిందే. ఆ రోజున మెడికల్ కాలేజీలోని చెస్ట్ డిపార్ట్‌మెంట్ సెమినార్ హాల్లో ట్రైనీ డాక్టర్ శవమై కనిపించింది. మరో నిర్భయ ఘటన తరహాలో ఈ ఘటన యావత్ దేశాన్ని కుదిపేస్తోంది. దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కలకత్తా హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును సీబీఐ దర్యాప్తు జరుపుతోంది. అత్యంత సున్నితమైన ఈ కేసుపై సీబీఐ దర్యాప్తు ముమ్మరం చేసింది. ఆర్జీ కార్ మెడికల్ కాలేజీ మాజీ ప్రిన్సిపల్‌ను నాలుగోసారి ప్రశ్నించింది. నలుగురు మెడికల్ కాలేజీ స్టూడెంట్స్‌ను కూడా విచారించింది. సీబీఐ మహిళా ఆఫీసర్ నిందితుడి ఇంటికి వెళ్లి విచారించారు. నిందితుడికి సైకాలజీ టెస్ట్ చేయాలని సీబీఐ భావిస్తోంది. అత్యాచార ఘటన జరిగిన స్పాట్‌కు వెళ్లి అత్యాధునిక పరికరాలతో అధికారులు స్కానింగ్ నిర్వహిస్తున్నారు.

# స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు

ముందడుగు హైదరాబాద్:
పండుగలకు నోచుకోకుండా రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులకు రాఖీలు కట్టి ఆహారం అందించాము,మరియు పండగ సమయంలో కూడా విధులు నిర్వస్తున్న ట్రాఫిక్ పోలీస్ వారికి రాఖీలు కట్టి స్వీట్స్ పంపిణి చేసారు. ఈ సందర్భంగా అనాథలు, నిరాశ్రయులు స్కై ఫౌండేషన్ కు కృతజ్ఞతలు తెలియజేసారు. విధులు నిర్వహిస్తున్న సమయంలో కూడా రాఖీలు కట్టించుకోవడం చాల గొప్ప అనుభూతిని ఇచ్చింది అని పోలీస్ సిబ్బంది హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సేవ సభ్యులు నేహా, శిరీష, రమాదేవి, అఖిల్, ఇఫ్రాన్, హరీష్ కుమార్, డానియల్ తదితరులు పాల్గొన్నారు.



## మెకాట్రానిక్స్ ల్యాబ్ ప్రారంభించిన

# డైమ్లెర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్

ముందడుగు హైదరాబాద్:
డైమ్లెర్ ట్రక్ ఏజీ పూర్తి-యాజమాన్య అనుబంధ సంస్థ డైమ్లెర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్ నేడు తన ఒరగడమ్ ఫెసిలిటీ లోపల కొత్త అత్యాధునిక మెకాట్రానిక్స్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. ఈ ల్యాబ్ సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్చర్ వెరిఫికేషన్ మరియు ధ్రువీకరణ సామర్థ్యాలను గణనీయంగా పెంచుతుంది. సంప్రదాయ పద్ధతులతో పోల్చినప్పుడు 70-80% మేర ఖర్చు సామర్థ్యాలను నిర్ధారిస్తుంది. ల్యాబ్‌లో అందుబాటులో ఉంచిన చురుకైన మెథడాలజీలు క్లోజ్-లూప్ ఫీడ్‌బ్యాక్ సిస్టమ్ ద్వారా సాఫ్ట్‌వేర్ బగ్‌లను వేగంగా గుర్తించి, పరిష్కరించడాన్ని సరళం చేస్తుంది. డైమ్లెర్ ఇండియా కమర్షియల్ వెహికల్స్‌లో అధ్యక్షుడు, ప్రొడక్ట్ ఇంజినీరింగ్ మరియు చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ప్రదీప్ కుమార్ తిమ్మయ్యన్ మాట్లాడుతూ “మా కొత్త మెకాట్రానిక్స్ ల్యాబ్ మా పరిశోధన మరియు అభివృద్ధి కార్యకలాపాలలో ఒక పరివర్తన దశను సూచిస్తుంది. ఇది మెరుగైన చురుకుదనం మరియు పురోగతి ఆవిష్కరణలను చాటిచెప్పే యుగంలోకి మమ్మల్ని తీసుకువెళుతోంది. ధ్రువీకరణకు మించి, మా మెకాట్రానిక్స్ ల్యాబ్ ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిస్తూ, ప్రపంచ వేదికపై మనల్ని ప్రత్యేకంగా ఉంచుతుంది అని వివరించారు.

ముందడుగు
మంగళవారం, 20-08-2024, హైదరాబాద్

# తెలంగాణలో నాలుగు రోజులు వర్షాలు

## హైదరాబాద్ వాతావరణ శాఖ వెల్లడి



ముందడుగు తెలంగాణ:
తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మరో నాలుగు రోజుల పాటు వర్షా లు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ఉత్తర ఇంటీరియర్ కర్ణాటక మీదుగా ఉన్న ఆవర్తనం రాయలసీమ, పరిసర ప్రాంతాల మీదుగా సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించిందని చెప్పింది. ద్రోణి సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు రాయలసీమ, పరిసర ప్రాంతాల మీదుగా ఉపరితల ఆవర్తనం తమిళనాడు నుంచి కొమొరిన్ ప్రాంతం వరకు విస్తరించి ఉందని చెప్పింది. సోమవారం నుంచి మంగళవారం వరకు పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, సిద్దిపేట, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షా లు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వస్తాయని పేర్కొంది.

మంగళవారం నుంచి బుధవారం వరకు ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలతో పాటు భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరిలో వానలు పడే సూచనలున్నాయని చెప్పింది. అలాగే, బుధ, గురువారాల్లోనూ రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వానలు పడే సూచనలున్నాయని తెలిపింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో కొత్తగూడెం, సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్, జనగాం మోస్తరు నుంచి భారీ వర్షా లు కురిశాయి. అత్యధికంగా జనగామలో 9 సెంటీమీటర్ల వర్షా పాతం రికార్డయ్యింది.



## రొట్టె విరిగి నెయ్యిలో పడింది

ప్రభాస్ పక్కన కథానాయికగా కొత్తమ్మాయి అనగానే, సోషల్‌మీడియా ఫోకస్ అంతా ప్రస్తుతం ఇమాన్వీ ఇస్మాయిల్ పైనే. అసలు ఈ అమ్మాయి ఎవరు? ఎక్కడ్నుంచొచ్చింది? అంటూ ఆరాలు మొదలయ్యాయి. ప్రభాస్ పుణ్యమా అని రాత్రికి రాత్రి ఈ అమ్మాయి స్టేటస్ మారిపోయింది. తన ఇన్‌స్టాలో ఏకంగా లక్షమంది ఫాలోవర్లు ఒక్కరోజులో పెరిగిపోయారు. శంఖంలో పోస్తేనే కదా తీర్థం అన్నట్టు, ప్రభాస్ పక్కన హీరోయిన్ అనగానే స్టార్ అయి కూర్చుంది ఇమాన్వీ. బడా నిర్మాతలంతా ప్రభాస్ సినిమా తర్వాత తమ సినిమాల్లో ఈ అమ్మాయిని నటింపజేయడానికి అప్పుడే ప్రయత్నాలు ముమ్మరం చేశారట. అయితే.. మైత్రీ మూవీమేకర్స్ వాళ్లు మాత్రం తమ సంస్థలో ముందు మూడు సినిమాలు చేసేంతవరకూ ఇతర సినిమాలు ఒప్పకోకూడదని కండీషన్ పెట్టారట ఈ ముద్దుగుమ్మకు. అంతేకాదు, దర్శకుడు అను రాఘవపూడి కూడా తన సినిమా పూర్తయ్యేంత వరకూ మరో సినిమా చేయడానికి వీల్లేదని షరతు విధించారట.





# మంకీపాక్స్..

# మనకు వ్యాప్తి చెందేనా..?

### వ్యక్తిని తాకినా, దగ్గరున్నా సోకుతుంది..

### జంతువులను తాకినా, మనుషులకు సోకవచ్చు

### మంకీపాక్స్‌ను గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటన

ముందడుగు ప్రత్యేకం:
ఆఫ్రికా దేశాల ప్రజలను ఎంపాక్స్ వైరస్ గడగడలాడిస్తోంది. మంకీపాక్స్ అని కూడా పిలిచే ఈ మహమ్మారి, మన పొరుగుదేశమైన పాకిస్థాన్‌లో కూడా అలజడి సృష్టిస్తోంది. ఈ అంటువ్యాధి భారతదేశంలో వ్యాప్తి చెందే ప్రమాదం తక్కువని ఆరోగ్య నిపుణులు చెబుతున్నా సరే, తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ మంకీపాక్స్‌ను గ్లోబల్ హెల్త్ ఎమర్జెన్సీగా ప్రకటించింది. అప్పటినుంచి ఈ వ్యాధి గురించి చాలా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మంకీపాక్స్ అనేది జంతువుల నుంచి మనుషులకు వ్యాపించే ఒక జూనోటిక్ వైరస్ వల్ల వచ్చే వ్యాధి. ఈ వైరస్ మొదట 1958లో కోతుల్లో, తర్వాత 1970లో మనుషుల్లో కనిపించింది. ఇది చాలా అరుదైన వ్యాధి. దీని బారిన పడిన వారికి దద్దుర్లు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయి. మంకీపాక్స్ లక్షణాలు, స్మాల్‌పాక్స్ లక్షణాల మాదిరిగానే ఉంటాయి. ఈ వ్యాధి ఉన్న వ్యక్తిని తాకినా లేదా వారికి దగ్గరగా ఉన్నా. ఇది ఇతరులకు సోకే అవకాశం ఉంటుంది. ఈ డిసీజ్ ఉన్న జంతువులను తాకినా, మనుషులకు సోకవచ్చు.

#### మంకీపాక్స్ వ్యాప్తి

మంకీపాక్స్ ఎంత త్వరగా వ్యాపిస్తుందో అనేది ఇన్ఫెక్షన్ స్టేజ్, వ్యాధి ఉన్న వ్యక్తిని ఎలా తాకామనే దానిపై ఆధారపడి ఉంటుంది. ఈ వ్యాధి మూడు దశల్లో వ్యాపిస్తుంది. అవి ఇంక్యుబేషన్ పీరియడ్, సింప్టమాటిక్ పీరియడ్, వ్యాధి ఎక్కువగా వ్యాపించే అవకాశం ఉన్న సమయం.

#### ఇంక్యుబేషన్ పీరియడ్

మంకీపాక్స్ వైరస్ శరీరంలోకి వెళ్లిన తర్వాత 5 నుంచి 21 రోజుల వరకు వ్యాధి లక్షణాలు కనిపించవు. ఈ సమయంలో కూడా బాధితులకు తెలియకుండానే వ్యాధి ఇతరులకు సోకే అవకాశం ఉంది.

#### ఎవరికి రిస్క్ ఎక్కువ?

మంకీపాక్స్ ఉన్న జంతువుల రక్తం, శరీర ద్రవాలు లేదా పుండ్లను నేరుగా తాకితే ఈ వ్యాధి వచ్చే అవకాశం పెరుగుతుంది. జంతువులను తాకేటప్పుడు సరైన రక్షణ తీసుకోకపోతే ఈ వైరస్ సోకుతుంది. వైరస్ వేగంగా స్ప్రెడ్ అవుతున్న ప్రాంతంలో నివసించే వారికి ఈ వ్యాధి త్వరగా రావచ్చు. వైరస్ సోకిన జంతువులు లేదా మనుషులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లోని ప్రజలకు రిస్క్ ఎక్కువ.

శరీర రోగ నిరోధక శక్తి తగ్గిపోతే, వ్యాధులను ఎదుర్కోవడం బాడీకి చాలా కష్టమవుతుంది. దీంతో వ్యాధి మరింత తీవ్రంగా మారి, ఇతర సమస్యలు కూడా వస్తాయి. అలాగే, వ్యాధిగ్రస్తుల రక్తం, శరీర ద్రవాలు లేదా ఇతర వస్తువులను తాకితే మంకీపాక్స్ బారిన పడక తప్పదు. వ్యాధి లక్షణాలు స్పష్టంగా కనిపిస్తున్న వ్యక్తిని తరచూ కాంటాక్ట్ అవుతున్నా లేదా వారిని తాకినప్పుడు ఈ డిసీజ్ రావచ్చు. రోగి వాడే గ్లాసు, ఫోన్ వంటి వస్తువులను ఇతరులు ఉపయోగించడం ప్రమాదకరం. చాలా మంది వ్యక్తులు ఉండే ప్రదేశాల్లో లేదా పరిశుభ్రత లేని ప్రదేశాల్లో వ్యాధి త్వరగా వ్యాపిస్తుంది.

#### సింప్టమాటిక్ పీరియడ్

ఈ దశలో జ్వరం, దద్దుర్లు వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఈ సమయంలో వైరస్ ఎక్కువగా వ్యాపించే అవకాశం ఉంటుంది. దద్దుర్లు మొత్తం తగ్గిపోయి, పుండ్లు మానిపోయి పొక్కులు ఊడిపోయిన తర్వాత వ్యాధి వ్యాపించే అవకాశం తగ్గుతుంది.



ముందడుగు
మంగళవారం,
20-08-2024,
హైదరాబాద్

ముందడుగు ప్రత్యేకం:

రాఖీ అంటే రక్షణ అని అర్థం. రక్షా బంధన్ లో రక్ష అంటే రక్షించడం, బంధన్ అంటే సూత్రం అని అర్థం. అందుకే ప్రతి ఒక్క సోదరీమణి తమ సోదరులకు రక్ష సూత్రం(రక్షా బంధన్) కడతారు. తమ సోదరులందరూ అన్ని పనుల్లో విజయం సాధించాలని కోరుతూ.. వారి జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని కోరుకుంటూ ఎర్రని దారాన్ని తయారు చేసి చేతికి కడతారు. అదే సమయంలో వారికి ఏదైనా తియ్యని పదార్థాన్ని తినిపించి, వారి నుదుట వీర తిలకం పెడతారు. అనంతరం హారతి ఇచ్చి వారి క్షేమాన్ని కోరుకుంటారు. సోదరులు సైతం తమ సోదరికి జీవితాంతం ఎల్లప్పుడూ రక్షణగా ఉంటామని వాగ్దానం చేస్తారు. అంతేకాదు వారికి నచ్చిన బహుమతులను సైతం ఇచ్చేస్తారు. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా.. ఎన్ని అవాంతరాలు, ఆపదలొచ్చినా.. తోడపుట్టిన సోదరికి జీవితాంతం తోడుగా, ధైర్యంగా ఉంటానని సోదరుడు ఇచ్చే అభయమే రక్షాబంధన్. తరాలు మారినా, యుగాలు గడిచినా వన్నె తరగనిది ఈ పండుగ. అలాంటి పర్వదినాన్ని తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా జరుపుకున్నారు. రాఖీ సందర్భంగా పలువురు నేతలు, ప్రముఖులు ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.







# జీవితాంతం
# నీకు తోడుగా నేను...















## అన్న చిత్రపటానికి రాఖీ కట్టిన చెల్లి..



ముందడుగు వెంకటాపూర్:

రాఖీ పండుగ వేళ ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన క్రీ. శే దేశిని రాములు చిత్రపటానికి చెల్లె శ్రీదేవి రాఖీ కట్టింది. గత మూడు సంవత్సరాల క్రితం అన్న ఆకస్మికంగా మృతి చెందగా.. అప్పటి నుంచి చెల్లి చిత్రపటానికి రాఖీ కడుతుంది. ఉబికివస్తున్న దుఖఃంతో ప్రతి సంవత్సరం చిత్రపటానికి రాఖీ కడుతు కన్నీటి పర్యంతం అవుతుంది. బతికున్నప్పడే కాదు బంధాలు అంటే... కీర్తిశేషులు అయ్యాక కూడా అన్న ఆశీస్సులు రక్షాబంధన్ రోజున తీసుకుంటున్న చెల్లెలు తిరును చూసి పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.







